లక్ష్మీనరసింహుడికి కల్యాణోత్సవ సేవ

స్పటికలింగేశ్వరుడికి హారతి ఇస్తున్న పురోహితుడు

యాదగిరిగుట్ట, ఆగస్టు 19: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవ సేవను అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రధానాలయ వెలుపలి ప్రాకార మండపంలో కల్యాణ మూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి గజవాహనంపై వేంచేపు చేసి ఊరేగించారు. తూర్పునకు అభిష్టంగా స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి నిత్య తిరుకల్యాణోత్సవం జరిపారు. స్వయంభూ నారసింహుడికి నిత్యోత్సవాలు తెల్లవారుజామునే ప్రారంభమయ్యాయి. ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపారు. తిరువారాధన జరిపి స్వామి, అమ్మవార్లకు బాలభోగం జరిపారు. స్వయంభూ నారసింహుడికి నిజాభిషేకం నిర్వహించి, భక్తులకు స్వామివారి నిజరూప దర్శనాన్ని కల్పించారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన జరిపి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం మొదటి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహహోమం నిర్వహించిన అర్చకులు సుదర్శన ఆళ్వారులకు కొలుస్తూ హోమం జరిపారు. ఆలయంలో స్పటికలింగేశ్వరుడికి ప్రభాతవేళ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని జరిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు నిరాటంకంగా సాగాయి. సుమారు 8 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ. 20,04,995 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశికధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు పేర్కొన్నారు.

పేద కార్మికుడికి.. పెద్ద కష్టం

- క్లోమక్యాన్సర్‌తో బాధపడుతున్న చేనేత కార్మికుడు
- ఆపరేషన్ కోసం రూ.5లక్షలు అవుతుందంటున్న వైద్యులు
- ఇప్పటి వరకు అప్పుచేసి రూ.4 లక్షలు ఖర్చు చేసిన తల్లిదండ్రులు
- ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

దవాఖానలో చికిత్స పొందుతున్న కర్నాటి నరసింహస్వామి

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 19 : పని చేస్తేనే గానీ పూట గడవని కుటుంబం వారిది. తల్లిదండ్రులతో పాటు కుమారుడు కూడా చేనేత కార్మికుడిగా పని చేస్తూ ఉన్నంతలో కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇంతలో కుమారుడు క్లోమగ్రంధి క్యాన్సర్ బారిన పడడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. కుమారుడికి వైద్యం చేయించే స్థోమత లేక తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. భూదాన్‌పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బసవలింగేశ్వర కాలనీకి చెందిన కర్నాటి పురుషోత్తం చేనేత కార్మికుడు. ఆయన పెద్ద కుమారుడు కర్నాటి నరసింహస్వామి(38) తండ్రితో పాటు మగ్గం నేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. అతడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. మగ్గం నేస్తూ వచ్చిన దాంట్లో భార్యా, పిల్లలను పోషించుకుంటున్నాడు. ఇంతలోనే విధి వక్రీకరించి నరసింహస్వామి అనారోగ్యం బారిన పడ్డాడు. అతను మూడు నెలలుగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. మామూలు నొప్పే అనుకొని ఆర్ఎంపీలను సంప్రదించి మాత్రలు వాడాడు. మాత్రలు వేసుకున్నంతసేపు నొప్పి తగ్గేది. ఆ తర్వాత మళ్లీ మొదటికొచ్చేది. ఇటీవల కడుపు నొప్పి ఎక్కువ కావడంతో పరీక్షలు చేయించుకోగా క్లోమగ్రంధి క్యాన్సర్ సోకినట్లు తేలింది. వైద్యుల సలహా మేరకు హైదరాబాద్‌లోని బసవతారకం(బంజారా హిల్స్) ఆస్పత్రికి వెళ్లాడు. అయితే నరసింహస్వామికి రేషన్ కార్డు లేకపోవడంతో ఆస్పత్రిలో చేర్చుకోలేదు. దాంతో కుటుంబ సభ్యులు ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు క్లోమగ్రంధి క్యాన్సర్‌గా నిర్ధారించి చికిత్స అందిస్తున్నారు. యశోద ఆస్పత్రి వైద్యులు క్లోమగ్రంధి వద్ద ఉన్న కణితి (గడ్డ) లోని కొద్ది భాగాన్ని కట్ చేసి పరీక్షల కోసం పంపించారు. అయితే అతడికి క్లోమగ్రంధి క్యాన్సర్ మూడు దశలో ఉందని, వెంటనే ఆపరేషన్ చేయాలని నిర్ధారించారు. అందుకోసం రూ.5 లక్షలు అవసరమవుతుందని డాక్టర్లు చెప్పారు. నరసింహస్వామి వైద్యం కోసం అప్పు చేసి ఇప్పటి వరకు రూ. 4 లక్షల వరకు ఖర్చు చేసిన కుటుంబ సభ్యులు మరో రూ.5 లక్షలు ఎక్కడి నుంచి తేవాలో అర్థకాక దిక్కుతోచని స్థితిలో పడ్డారు. చేతిలో చిల్లిగవ్వలేక, కుమారుడి అవస్థను చూసి తండ్రి, కుటుంబ సభ్యులు తల్లడిల్లుతున్నారు. తన కుమారుడి చికిత్స కోసం దాతలు ముందుకు రావాలని, ఆర్థిక సాయం చేసి అతడి ప్రాణాలు కాపాడాలని తండ్రి కర్నాటి పురుషోత్తం వేడుకుంటున్నాడు. సాయం చేయాల్సిన వారు ఫోన్ పే, గూగుల్ పే నంబర్ 7036530606కు గానీ, కెనరా బ్యాంక్ ఖాతా నంబర్ 1865101060581, ఐఎఫ్‌సీ కోడ్ సీఎన్ ఆర్‌పీ 0001865కు డబ్బు పంపాలని కోరారు.

అధికారులకు యాదగిరిగుట్ట ప్రసాదం అందిస్తున్న జడ్పీ సీఈఓ శోభారాణి

జాతీయస్థాయి శిక్షణలో జడ్పీసీఈఓ

భువనగిరి కలెక్టరేట్, ఆగస్టు 19: గుజరాత్ రాష్ట్రంలోని ఆనంద్ నగరంలో గ్రామీణ యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో దేశంలోని అన్ని రాష్ట్రాల జడ్పీ సీఈఓలకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ నుంచి ఐదు జిల్లాల జడ్పీ సీఈఓలు హాజరు కాగా యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ సీఈఓ శోభారాణి పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభం సందర్భంగా గుజరాత్ పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి వికాస్ ఆనంద్, ఆనంద్ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ దరిని ఆమె పోచంపల్లి శాలువాతో సత్కరించి, యాదగిరిగుట్ట దేవస్థానం ప్రసాదాన్ని అందించారు.

ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ

భువనగిరి కలెక్టరేట్, ఆగస్టు 19: జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం నాలుగు ఫిర్యాదు రాగా మూడు రెవెన్యూశాఖకు, ఒకటి వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించినవి ఉన్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, కలెక్టరేట్ పరిపాలనా అధికారి జగన్మోహన్ ప్రసాద్, అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పార్థసింహారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థినులు ఉన్నత స్థానానికి చేరుకోవాలి

- ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి


ఎమ్మెల్యేకు రాఖీ కట్టి హారతి ఇస్తున్న విద్యార్థినులు

చౌటుప్పల్, ఆగస్టు 19 : బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్‌లోని బాలికల గురుకులం, కస్తూర్బా పాఠశాలల్లో నిర్వహించిన రాఖీ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుకుంటే సమాజంలో ఉత్తమంగా బతకొచ్చన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అయితే కస్తూర్బా పాఠశాల వద్ద ఆకతాయిలతో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా.. ఈ విషయమై చర్యలు తీసుకోవాలని సీఐని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

- కేక్‌కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ

కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ హనుమంతు కె. జెండగే

భువనగిరి కలెక్టరేట్, ఆగస్టు 19: ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవాన్ని సోమవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌రేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండగే పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాల గర్భంలో కలిసిన చరిత్రను సైతం సజీవంగా నిలిపేది ఫొటో అన్నారు. కార్యక్రమంలో టీపీజేఏ జిల్లా అధ్యక్షుడు గంధమల్ల రాజు, ఉపాధ్యక్షులు కృపానగర్ ఫణీందర్, గుజ్జ నరేశ్, ప్రధాన కార్యదర్శి కొల్లోజు శివకుమార్, కోశాధికారి మొగిలిపాక కనుకరాజు, సహాయ కార్యదర్శి ఎండీ జాకిర్, ప్రచార కార్యదర్శి కర్రె గణేశ్, సభ్యులు దేశ్‌పాండ్ నరసింహ, అభిలాష్ పాల్గొన్నారు.

● బీబీనగర్ : మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సంఘం జెండాను మండలాధ్యక్షుడు యాస నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు భీమిడి మాధవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మాదిరెడ్డి శివరామిరెడ్డి, నెల్లుట్ల బాలకృష్ణ, మొరిగాడి శ్రీనివాస్, ఎలిమినేటి శ్రీకాంత్‌రెడ్డి, దేవరపల్లి దశరథ, తెల్జూరి సురేశ్, పి.మనోహర్, మన్నె లింగస్వామి, తేనేటి ప్రసన్నకుమార్, పాలకూర రాజేశ్, పొట్ట రాజశేఖర్ పాల్గొన్నారు.

● భూదాన్ పోచంపల్లి : మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కెమెరా సృష్టికర్త డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ మండలాధ్యక్షుడు దోర్నాల గణేశ్, మాజీ అధ్యక్షుడు గుద్దేటి పాండు, ఉపాధ్యక్షులు సీత శ్రవణ్, కేమ విష్ణుమూర్తి, ప్రతినిధులు సిద్దేశ్వర్, స్వామి, లింగం, కుడికాల రామకృష్ణ, జంగ య్య, సంతోశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఫొటోగ్రాఫర్స్ యూనియన్ నాయకులు

●తుర్కపల్లి : మండల కేంద్రంలో లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఫొటో గ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు జ్ఞానబోయిన రమేశ్, రాష్ట్ర మహిళ విభాగం గౌరవాధ్యక్షురాలు ఏశాల శారద, ఫొటో గ్రాఫర్లు పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం పండ్ల పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు తొర్పునూరి సాయిలుగౌడ్, సభ్యులు విశ్వనాథ్ చంద్రశేఖర్, కందగట్ల కృష్ణ, మెట్టు రామచంద్రారెడ్డి, రోషణగారి రాఘవేంద్రగౌడ్, పగడాల శంకర్, తుడుం సుధీర్ పాల్గొన్నారు.

● సంస్థాన్ నారాయణపురం : ఫొటోగ్రాఫర్స్ ఆసోసియేయేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు పాలకూర్ల యాదయ్య, కొండ శ్రీకాంత్, మండల అధ్యక్షుడు ఓరుగంటి లింగస్వామి, గంగపురం సాయిగౌడ్, మందుగుల సాయి, మధు, నరేశ్, కొండ నవీన్ పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్

గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

చౌటుప్పల్ రూరల్, ఆగస్టు19 : మండలంలోని పంతంగి గ్రామంలో దివీస్ ఆధ్వర్యంలో రూ.45 లక్షలతో నిర్మించనున్న గ్రంథాలయ భవనం, వాటర్ సంప్ పనులకు సోమవారం గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు చీరిక సంజీవరెడ్డి, బాతరాజు సత్యం, పాలకూర్ల జంగయ్య, దివీస్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- విజ్ఞాన్ యూనివర్సిటీ చైర్మన్ రత్తయ్య

సమావేశంలో మాట్లాడుతున్న లావు రత్తయ్య

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 19 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని విజ్ఞాన్ యూనివర్సిటీ చైర్మన్ లావు రత్తయ్య అన్నారు. సోమవారం మండలంలోని దేశ్‌ముఖి గ్రామ పరిధిలోని విజ్ఞాన్ యూనివర్శిటీలో బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని యూనివర్సిటీ ప్రాంగణంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. డీమ్డ్ యూనివర్సిటీ నిర్మాణం, పాఠ్యాంశాలు, సానుకూల అభివృద్ధి, ఇబ్బందులను అధిగమించడం వంటి విషయాలపై ఆయన వివరించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పూనం మాలకొండయ్య మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో గ్రాడ్యుయేట్ల పాత్రపై వివరించారు. విజ్ఞాన్ డీమ్డ్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి. నాగభూషణ్, రిజిస్ట్రార్ కమోడో డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ విద్యార్థులకు కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, విజ్ఞాన్ స్కూల్స్ వైస్ చైర్‌పర్సన్ రాణీ రుద్రమదేవి, సీఈఓ శ్రీకాంత్, విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్స్ డీన్ ఆఫ్ ప్లేస్మెంట్స్ డాక్టర్ విజయ కృష్ణ, తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, డీన్-స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ రుక్మిణి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సునీల్ సంకాల, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

వెల్లంకిలో బోనాలు

రామన్నపేట, ఆగస్టు 19: మండలంలోని వెల్లంకి గ్రామంలో భద్రావతీ దేవికి సోమవారం పద్మశాలీ కులస్తులు బోనాలు సమర్పించారు. మహిళలు బోనాలతో తరలివచ్చి డప్పుచప్పుళ్లు, పోతరాజుల విన్యాసాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు ఇడెం శ్రీనివాస్, మీజీ అధ్యక్షుడు గంజి రంగయ్య, పున్న వెంకటేశం, డాక్టర్ వల్లందాసు కృష్ణ, గంజి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బోనాలతో భద్రావతీ ఆలయానికి వెళ్తున్న మహిళలు

50శాతం రైతులకు అందని రుణమాఫీ

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మేక అశోక్‌రెడి

రామన్నపేట, ఆగస్టు 19:రాష్ట్రంలోని యాభై శాతం రైతులకు కూడా రుణమాఫీ కాలేదని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 44 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తూండగా మూడు దశలు ముగిసినప్పటికీ కేవలం 22 లక్షల మందికే రుణమాఫీ అయ్యిందన్నారు. అన్ని అర్హతలున్న రైతులకు కూడా రుణమాఫీ కాక పోవడంతో అందోళనలతో, బ్యాంకులు, వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని, అయినా వారికి సరైన సమాధానం రావడం లేదని పేర్కొన్నారు. గ్రామాల్లో బ్యాంక్, వ్యవసాయ అధికారులు గ్రీవెన్స్ డే నిర్వహించి అర్హులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, గన్నిబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, కందుల హన్మంతు, పండుగ రాజమల్లు పాల్గొన్నారు.

వైకుంఠ ధామానికి విద్యుత్ సౌకర్యం

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

ఆత్మకూరు(ఎం), ఆగస్టు19 : గత ప్రభుత్వ హయాంలో పల్లె ప్రగతిలో భాగంగా మండల కేంద్రంలో వైకుంఠధామం నిర్మించారు. దానికి విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేశ్ విషయాన్ని ట్రాన్స్‌కో డీఈ దంతూరి మల్లిఖార్జున్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. దాంతో స్పందించిన డీఈ వైకుంఠధామం కోసం విద్యుత్ స్తంభాలు, తీగలు మంజూరు చేయగా సోమవారం ట్రాన్స్‌కో సిబ్బంది విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించారు.

రైతు ఆత్మహత్య

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 19 : అనారోగ్యంతో మనస్తాపానికి గురై రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వారాల వెంకటరెడ్డి (55) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. వారం రోజుల నుంచి జ్వరంతో పాటు షుగర్ పెరగడంతో ఆస్పత్రికి వెళ్లాడు. మందులు వాడుతున్నా షుగర్ తగ్గక పోవడంతో మానసికంగా కలత చెంది సోమవారం తెల్లవారుజామున పొలం వద్దకు వెళ్లి గులికల మందు తాగి పడిపోయాడు. పొలం వద్ద పడి ఉన్న వెంకటరెడ్డిని పక్క పొలం రైతు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. వారు వచ్చి చూసే సరికి మృతి చెంది ఉన్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు.

సర్వాయి పాపన్న, ధర్మభిక్షం విగ్రహాల ఆవిష్కరణ

విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ప్రజలు

ఆత్మకూరు(ఎం), ఆగస్టు19 : మండలంలోని కూరెళ్లలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయిపాపన్న, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య మాట్లాడుతూ గ్రామంలో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో విగ్రహాల దాత కప్పల సోమయ్య, పరిటాల రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెళ్ల రవి, పాపయ్య, ఉప్పలయ్య, భిక్షం, గౌడసంఘం అధ్యక్షుడు మల్లేశ్, ఉపాధ్యక్షుడు జహంగీర్, స్వామి, శ్రీను పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

బాధితుడికి చెక్కు అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తుర్కపల్లి,ఆగస్టు 19 : మండల కేంద్రానికి చెందిన వినోదాచారికి మాజీ మంత్రి హరీశ్‌రావు సాయంతో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.24వేల చెక్కును సోమవారం బీఆర్ఎస్ మండల నాయకుడు అన్నారం రాజు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్, మాజీ ఎంపీటీసీ గిద్దె కర్ణాకర్, సోషల్‌మీడియా నియోజకవర్గ కన్వీనర్ నల్ల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ బిచ్చునాయక్, నాయకులు మల్లేశం, యాదగిరి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ లకు గాయాలు

రాజాపేట, ఆగస్టు 19 : విద్యుదాఘాతంతో మహిళలకు తీవ్ర గాయాలైన ఘటన సోమవారం రాజాపేట మండలంలోని బంటుగూడెంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కర్రె స్వరూప ఇంటి ఆవరణలో ఉన్న జే వైర్‌పై బట్టలు ఆరేస్తూ విద్యుదాఘాతానికి గురై కదలకుండా ఉండిపోయింది. గమనించిన పక్కింటి పాండవుల శారద ఏమైందంటూ ఆమె దగ్గరికి వెళ్లి పట్టుకుంది. దాంతో ఆమె కూడా విద్యుదాఘాతానికి గురవగా ఇద్దరికీ గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు గొటె లక్ష్మణ్ వారిద్దరిని తన వాహనంలో భువనగిరి ఏరియా దవాఖానకు తీసుకెళ్లాడు. వైద్య ఖర్చుల కోసం వారి కుటుంబ సభ్యులకు రూ.5వేలు అందించాడు. వారికి ప్రథమ చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం గాంధీ దవాఖానకు పంపించారు.

కరాటే పోటీల్లో మెడల్స్ సాధించిన మోత్కూరు విద్యార్థులు

కరాటే పోటీల్లో మోత్కూరు విద్యార్థుల ప్రతిభ

మోత్కూరు, ఆగస్టు 19 : ఇటీవల జిల్లా కేంద్రంలోని జీఎస్ఆర్ గార్డెన్‌లో టైగర్ కుంగ్‌ఫూ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో మోత్కూరుకు చెందిన స్టాండర్డ్ షిటూరియా ఇంటర్నేషనల్ కరాటే డూ విద్యార్థులు పాల్గొని పతకాలు సాధించినట్లు కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్లాక్ బెల్ట్ విభాగంలో ఎస్. చైతన్ గోల్డ్ మెడల్, డి అశ్విత్ సిల్వర్ మెడల్, ఎస్ చరణ్ బ్రాంజ్ మెడల్ సాధించారు. బ్రౌన్ బెల్ట్ కటాస్ విభాగంలో ఎం. సిరివెన్నెల సిల్వర్ మెడల్, బి. రేణుశ్రీ బ్రాంజీ మెడల్ సాధించారు. మెడల్స్‌ను సాధించిన విద్యార్థులను సినియర్ కరాటే మాస్టర్ బాలరాజు అభినందించారు.

సెప్టెంబర్ 5న పోచంపల్లి బ్యాంక్ సర్వసభ్య సమావేశం

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 19 : సెప్టెంబర్ 5న మధ్యాహ్నం 3 గంటలకు పట్టణ కేంద్రంలోని కర్నాటి కల్యాణ వేదికలో పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు బ్యాంక్ సీఈఓ సీత శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఖాతాదారులు, వాటాదారులు హాజరు కావాలని కోరారు.

ఆత్మకూరు(ఎం): సినీ గేయరచయిత సుద్దాల అశోక్‌తేజకు రాఖీ కడుతున్న ఆయన చెల్లెలు ప్రజాగాయని రచ్చభారతి

పోచంపల్లిలో గాయత్రీ యజ్ఞం నిర్వహిస్తున్న పద్మశాలీలు

ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

భువనగిరి కలెక్టరేట్, ఆగస్టు 19 : రాఖీ పౌర్ణమి వేడుకలను సోమవారం మండలంలోని అన్ని గ్రామల్లో ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు తమ తోబుట్టువులకు రాఖీలు కట్టి ఆత్మీయతను చాటారు. ఆడబిడ్డలు తమ పుట్టింటికి రావడంతో గ్రామాల్లో సందడి నెలకొంది. పట్టణంలోని రాయగిరి శివారులో గల సహృదయ అనాథ, వృద్ధాశ్రమంలో రాఖీ పండుగ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అనాథ, వృద్ధాశ్రమంలో యువజన సంఘం నాయకులు రాఖీ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బొజ్జ భానుప్రసాద్, బొజ్జ శివ, ఏర్పుల మహేశ్, కార్తీక్, మేకల మత్తర్, ఆనంద్, కొత్త ప్రశాంత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పోచంపల్లిలో గాయత్రీ యజ్ఞం

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 19: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని స్థానిక మార్కండేశ్వర స్వామి, లక్ష్మీనారాయణ స్వామి, భక్తాంజనేయ స్వామి ఆలయాల్లో సామూహిక గాయత్రీ ధారణ, రక్షాబంధన్, గాయత్రీ యజ్ఞం, భావన రుషి భద్రావతీ కల్యాణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కండేశ్వర స్వామి ఆలయ చైర్మన్ సీత సత్యనారాయణ, లక్ష్మీనారాయణ స్వామి ఆలయ చైర్మన్ అంకం వినోద్, డైరెక్టర్లు భారత ఆంజనేయులు, అంకం యాదగిరి, ఇంజమూరి యాదగిరి, ఆటిపాముల నాగేశ్వర్, మెరుగు యతీనందం, జిట్ట చంద్రమౌళి, చిక్క విష్ణు, గుర్రం కృష్ణ, పెండం పాండు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం పారిశుధ్య మహిళా కార్మికులు మున్సిపల్ చైర్మన్ వెన